దృష్టం :

# . . దేవస్థానంలో . .

రచన :
సంపత్‌కుమార్

రంజిత్ కుమార్ గబగబా నా రూమ్‌లోకి వచ్చి "రాసీ రాసీ కలం అరిగిపోడం తప్పా నీ కథల్ని ఎవరు తీసుకుంటారు లేద్దూ యీ కాగితం రేవనింగులో!" అంటూ ఆయాసపడుతూ నా కలం లాగిపడేసి లెమ్మన్నాడు. వాడో కమెడీ మాన్! చార్లీయో భేళాయో అయిపోదామని కలలు గంటూవుంటాడు పాపం! — తిన్నగా తులసికోట దేవస్థానానికి లాక్కెళ్లాడు. దేవస్థానం గేటులో కాలెడుతూ లోనికి చూసి — నివ్వెర బోయాను!—

నూట్లు మాయమై పురాతన పంచె దానిపై కండవా బిగింపు, పంగనామాలు కనిపించేసరికి!

"ఇదేంటి రంజిత్?" — అన్నా ఆశ్చర్యంగా చూస్తూ.

"గురువులు వస్తున్నారట — కాగితం కలంతీసుగో — కవిత్వం చెక్కేద్దువుగాని" అన్నాడు నవ్వుతూ.

ఇంతలో సన్నాయి డోళ్లు ఘొల్లుమన్నాయి. గురువులు వస్తున్నా రంటున్నారు...... మొదట ఏనుగు అంబారీ, తర్వాత ఒంటెలు, ఆ తర్వాత బళ్లూ...యింకా అంతంలేని జనాన్ని చూసేసరికి శ్రీనాథులవారు వస్తున్నా రనుకున్నా!

మెల్లిగా గుళ్లోకి దూరాము. కాని భయం వేసింది.

"రంజిత్ కుమార్! మనం కూడా చొక్కాల్ని యింట్లో వదేసి రావలసింది మన యీ డీసెంట్ డ్రెస్ చూసి రౌడీ లంటారేమో?" అన్నా భీతితో. కుమార్ వెటకారంగా నవ్వి, "ఎవడికిరా అంత గుండె! లాల్ హవేలీ ఆనంద్‌కం మంగళ్ మరి వాపస్‌లో శ్యామూకి నౌకరీ సహాయం చేయలా! నేనే నట్రా చవటని!!" అన్నాడు ఛార్లీ ఫ్రెంచికట్ మీసాన్ని పైకెగరేసి. నిజంగా అంత పనీ చేసేవాడే?...

ఒక స్తంభం దగ్గఱ నుంచున్నాడు — రాధాకృష్ణుల్ని హృదయంలో వర్ణించుకుంటూ...

ఛర్‌న జరీ చెంగు నా భుజాల్ని రాసుకుంటూ పోయింది. నా ఒళ్ళు జలదరించినట్లయి తిరిగి చూశాను. ఆమె పైట నా భుజంనుండి జారి నా వైపు చూసింది కోపంగా! నా కళ్ళు జిగేలు మన్నాయి. ఆ గుండ్రని వదనంలో దోబూచులాడే అందాలు, ఆ కన్నుల్లోని జిగిబిగి చూపులు, నున్నని ఫాలభాగంలో తళతళ్కుమంటూన్న కుంకుమ తిలకం, పెంకి పిల్లలా చూసే వక్షోజాలు, తరంగాల కడుపు క్రింద మెరిసే వడ్డాణం చూసి... రాధేమో? అనుకున్నా?

"ఏం అట్లా చూస్తావ్? పైగా రాసుకుపోతూ" అన్నాడు రంజిత్ తీవ్రంగా చూస్తూ.

ఆమె మెల్లిగా ఆడవాళ్లల్లోకి జారిపోయింది. కాని నా మనస్సు చివుక్కుమంది — ఆమె తని బుగ్గలు నలిగిపోయా యేమోనని.

ఆ కోమల్ని ఎట్లా అన బుద్ధయిందిరా?— నిజంగా అప్సరసాంగన!" అన్నా బాధతో.

"ఏడిశావులే. నీ కవిత్వం యింటికెళ్లాక రాద్దువుగాని!" అన్నాడు.


ఒక్కొక్కరు వచ్చి మంత్రాలు చదివేస్తున్నారు. అగ్ని గుండాలు మండుతున్నాయి. మంత్రాలు రేగుతున్నాయి. రంజిత్ ఎవరో మంత్రం దేవుడికి ఒప్పచెబుతూంటే నివ్వెరబోయి చూస్తున్నాడు. నా నేత్రాలు ఆ దేవకన్య కొరకు వెతుక్కొంటున్నాయి...నన్ను తట్టి, "ప్రేమ్! టీ తాగి రాత్రల్లా తన్నుకున్నా వాడిలా వర్ణించ లేకున్నా! లేకుంటే ఫస్టు క్లాసు కాదూ యీ పాటికి!—" అన్నాడు వుత్కృష్టంతో. వాడి గోల నా కెందుకు?...

హనుమంతుడు సీతకొరకు కొమ్మ కొమ్మ గెంతినట్లు, నా నయనాలు ఒక పడచుమీదినుండి మరో యువతి మీదికి గెంతుతున్నాయి...ఆ బోడి రాక్షసుల మధ్య మెరిసింది నా స్వర్ణ సీత! ఆమె దివ్య నేత్రాలు నావైపే సూటిగా చూస్తున్నాయి. ఎంత అదృష్టవంతుణ్ణి!

నాతో ఏమో మాట్లాడాలని అనుకుంటుంది. ఆ రాక్షసులికి భయపడుతుంది...ఇంతలో ఘొల్లుమన్నాయి సన్నాయి మేళం.

"గురువులు...గురువులు" అంటూ లేచారు

# ఒక మిలియను గుండీల జతలు ఉచితము




ఆధునిక అలంకరణములో అతి నవీనము అయిన

**అంబరు ఆభరణములు**

అతి ఆకర్షవంతములైన నగిషీలలో, పెక్కు డిజైనులలో, శాస్త్రరీత్యా సవరను బంగారుతో మలామా చేయబడిన అంబరు నగలు-గ్యారంటీగా - ఏ పరిస్థితులలోను వన్నెతగ్గవు. ద్రావకములకు బంగారు నిగనిగలు తగ్గవు. ఎల్లపుడు తళతళలాడుతుంటవి. అంబరు నగలవలన, బంగారు నగలకు వెచ్చించే అమితవ్యయము తగ్గిపోతుంది.అంతకంటె చక్కని అలంకరణము చేకూరుతుంది.

## ధరలు

**నెక్లేసెస్ :**
A1 రు. 15/-
A2 రు. 13/8/-
A3 (డాలరుతో) రు. 7/12/-

**లోలకుల జత:**
A4 రు. 5/12/-
A5 రు. 6/12/-
A6 రు. 5/4/-
A7 రు. 5/4/-

**రిస్టువాచీ గొలుసులు :**
A8 రు. 8/4/-

**వెడల్పయిన గాజులు :**
A9 జత రు. 11/8/-

**ఉంగరములు:**
A10 1 పొడిగలది రు. 5/8/-
A11 7 పొళ్లుగలది రు. 9/8/-
A12 రు. 4/8/-

**కమ్మల జత:**
A13 రు. 5/4/-; A14 రు. 6/4/-
గాజుల జత:-A15 రు. 3/12/-
పైటపిన్ను:A16 రు. 5/4/-
మూడుపొళ్లు గల
ఉంగరము :_A17 రు. 7/8/-
7 పొళ్లుగల కమ్మల జత:
A18 రు. 12/4/-

*చొక్కా బొత్తాములు 4 : A19 రు. 5/4/- కఫ్స్ గుండీల జత: A20 రు. 5/4/-*

**వడ్డాణము:** A21 రు. 15/-

**ఉచిత బహుమానము**

ప్రతి రు. 18/8/-ల ఆర్డరునకు, అంతకు హెచ్చు ఆర్డరునకు రు. 7/4/- విలువగల, నాలుగు గుండీలును. చక్కని ఓనెక్సు పొళ్ళుగల కఫ్లింకు గుండీల జత వుచితముగా పంపబడును. ఈ వుచితము కొంతనియమితకాలమునకే.

ఇంకను ఎన్నియో క్రొత్తరకాల నగలు, పర్సులు, సిగరెట్ల కేసులబొమ్మలుగల కేటలాగు ఉచితం.

ఏంజట్లు కావలెను: **బి. ఎ. అంబర్ అండు సన్,**

డిపార్టుమెంటు: ఏ. డబ్ల్యు., :: 157, గిర్గాంరోడ్డు, బొంబాయి-4.

అంతా. ఆమె వాళ్ల చాటున పడిపోయింది.

"ఏం గురువులో! war fund గురువుల్ని చూడ్డానికి ఆందోళన !" అని విసుక్కున్నా — కోపం యుద్ధం చేసింది.

ఎవరో చేయిపట్టుకొని లాగినట్లయి ఆమే నేమో నని ఆతురతతో తిరిగి చూశాను.

"ఏంట్రా వెతుక్కుంటున్నావ్ ?" అన్నాడు రంజిత్!

నీవొక కవి గ్రహానివి ?" అన్నా కోపంతో.

"ఓరి అమెరీ! — బలంతాన నేను పిలుచుక వస్తే!...ఎక్కడికి వచ్చినా ఆడోళ్లని వెతుక్కోడమే నీపని, రారా" అంటూ వెనక్కిలాక్కెళ్లాడు.

కాని నా కన్నులు తమ ఆశాఫలం కొరకు కొమ్మల్ని వంచుతూ అందుకోబోతూనే వున్నాయి ...ఆకాశంలో అడమేఘాల్లో మెరసింది ప్రేమ రాణి! చిరునవ్వు పుంజీల్ని క్రుమ్మిస్తూ గుంపుని తొలగించుక నన్నే - నన్ను చూస్తూంది!

ఆ సౌందర్య రాశిని చూడకుండా ఆ వార్ ఫండ్ ముసలోణ్ణి చూస్తాడు - పిచ్చి రంజిత్ కుమార్!...

గుళ్లోనుండి బైటికి వచ్చాము. ఆమెతో ఎవడో మాట్లాడుతూండడం చూసేసరికి నాకో యీర్ష్య వచ్చింది.

"ఎవర్రా ఆమెతో మాట్లాడేది" అన్నా, ఆమె మీద ఏదో స్వాతంత్ర్యం ఉన్నవాడిలా.

"ఎవరో సాంబార్ వాసన్!" అన్నాడు కేర్ లెస్‌గా. అతన్ని ఇంటికి పంపేసి తను తోట లోకి వచ్చింది. నావైపు వయ్యారంగా చూస్తూ పోతోంది.

ఆ వెన్నెల్లో ఆమె వెన్నెల నవ్వులు వెల్లి విరుస్తున్నాయి. బంగారు వడ్డాణం తళుక్కు మంది.

"రంజి ! చంద్రుడు నవ్వుతూంది - చూడు!" అన్నా. కుమార్ పక్కున నవ్వాడు - ఆమే మేళించింది.

"ప్రేమ్ కుమార్ కవిత్వమా అది ? - చంద్రిక అను!" అని...

చంద్రికతో మాటాడు - చంద్రుడు నీవు! చంద్రిక రాధ!! నే తోటమాలి!!! అని గానం చేస్తూ తొలగిపోయాడు.

వ్రాయడమేగాని ఆమెతో ఎట్లా మాట్లాడాలో నాకేం తెలుసు? ఆమెతో మాట్లాడే విధానాల సరంజామా అంతా చేసుకుంటున్నా.

నవ్వుతూ వయ్యారంగా నిలబడింది. ఆమె చూపులు నన్ను ఎగతాళి చేశాయి.

"వస్తావా ?" అన్నా - ఏమొచ్చినా రంజిత్ వున్నాడన్న ధైర్యంతో.

"ఊఁ" అంది - వంపుల మెడ ఆడిస్తూ.

తెల్లని ముఖాన్ని వంచి, వయ్యారంగా జటను మెలివేస్తూ, సిగ్గు కన్నుల్లోని చూపుల్ని నావైపు వదిలే సరికి...ఉక్కిరిబిక్కిరి అయ్యాను. ఆ ఉద్వేగంలో లేచి రాధ మెత్తని చేతుల్ని అందుకున్నాను - "ఏం యిస్తారు ?" అంది. అసహ్యమేసింది. ఆమెలో చదివిన ప్రేమ అంతా బరస్టు అయిపోయినట్లయింది. కలత పడ్డాను వార్ క్వాలిటీ యేమోనని!

"ఎంత కావాలి?-అన్నా, తలంపు లేకుండానే!

"పది" ఆలోచించకుండానే అనేసింది.

సరే అన్నా-లేకపోయినా కోమటి బావలా!

.........

పూవుల్ని, ఆకుల్ని, దులుపుకొని లేచాము. నన్ను గట్టిగా కౌగిలించుకొని ముద్దెట్టుకొని, ఆశతో నా కళ్లల్లోకి చూసింది.

"పది కావాలా ?" అన్నా.

బుగ్గమీద కొట్టింది. తన చేతినున్న వాచీ నా చేతికి కట్టి పంపింది.

రంజిత్ కుమార్ నా చేతివైపు చూసి - "దేవ స్థానంలో...దేవుడికి కూడా నీ అదృష్టం లేదు!" అన్నాడు దిగులుగా నవ్వుతూ. దేవస్థానంలోని బుగ్గల్ని ఆనించుకొని నవ్వుతూన్న రాధాకృష్ణులు తమ చిరునవ్వు కాంతుల్లో నన్ను ముంచెత్తారు!